




VARTHAA SAKSHAMU

RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 67 | గురువారం 6 ఆగష్టు 2026 | పేజీలు : 8 | వెల : 2/-


# సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు గ్రీన్ సిగ్నల్

- ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రేవంత్
- రూ.1 లక్ష పూచీకత్తుతో పాటు పలు షరతులు విధించిన ఏసీబీ కోర్టు
- యూకే, అమెరికా, జర్మనీ, చైనా పర్యటనకు గ్రీన్ సిగ్నల్
- సెప్టెంబర్ 18లోగా పాస్‌పోర్ట్ తిరిగి ఇవ్వాలని ఆదేశం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టు అనుమతి మంజూరు చేసింది. సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రేవంత్ రెడ్డి, అధికారిక పర్యటన నిమిత్తం తన పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని

2

# విశాఖ రూపురేఖలు మార్చే మాస్టర్ ప్లాన్..



2

- విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికల పై సీఎం చంద్రబాబు సమీక్ష
- రూ.9.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం
- ప్రభుత్వ వాటాగా రూ.4 లక్షల కోట్లు, ప్రైవేట్ రంగం నుంచి రూ.5.30 లక్షల కోట్లు
- మూలపేట పోర్టు నుంచి రాజమండ్రి అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు అభివృద్ధి
- ఏఐ డేటా సెంటర్లు, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం పై ప్రత్యేక దృష్టి

# హార్ముజ్‌ను వెంటనే తెరవకుంటే... ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరికలు

- ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయన్న ట్రంప్
- ఒమన్‌తో మాత్రమే సంప్రదింపులు కొనసాగుతున్నాయని స్పష్టీకరణ
- ట్రూత్ సోషల్‌లో ఇరాన్ పై ట్రంప్ విమర్శలు
- హార్ముజ్ జలసంధి భవిష్యత్తు పై కొనసాగుతున్న అనిశ్చితి



2

## ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో విధులు నిర్వహిస్తున్న

# హోంగార్డ్ నాగేశ్వరావు సురక్షితమే

-ఆత్మకూరు డిఎస్పి ఆర్.రామాంజి నాయక్.

-అప్పులు అధికంగా ఉండటంతో ఇల్లు విడిచి వెళ్లినట్లు సమాచారం

-భార్య ఫిర్యాదుతో పాములపాడు పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు.

-విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు మహానగరాల్లో బ్రాహ్మణకొట్కూరు ఎస్సై మణికంఠ ఆధ్వర్యంలో విస్తృత అన్వేషణ.

-నాగేశ్వరరావు ఆచూకీ పై సీసీ ఫుటేజ్‌ల ద్వారా మీడియాకు వెల్లడి.

-కుటుంబ సభ్యులు భయాందోళన చెందవలసిన అవసరం లేదు.

-ప్రజలు అపోహలు నమ్మకండి. నాగేశ్వరావు భద్రతనే లక్ష్యం.



2

# శ్రీశైలం-నాగార్జునసాగర్ టైగర్ ప్రాజెక్టులో ఆరు పులి గోర్లు కలకలం...!




2

-ఆరు పులి గోర్లు స్వాధీనం చేసుకున్నట్లు డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ ఆపావు మీడియాకు వెల్లడి.

-ల్యాబ్ వివరాలు వచ్చిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తాం.

-అనుమాన వ్యక్తుల పై విచారణ వేగవంతంగా చేపట్టిన అటవీ శాఖ అధికారులు.

# వైఫల్యాలకు భయపడొద్దు.. కఠిన మార్గాన్నే ఎంచుకోండి: అమృత వర్సిటీ స్నాతకోత్సవంలో నారా లోకేశ్

ప్రపంచం గతంలో ఎన్నడూ లేనంత వేగంగా మారుతోందని, కృత్రిమ మేధస్సు (ఏఐ), క్వాంటం ఇంజనీరింగ్ వంటి నూతన సాంకేతికతలు సరికొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకునేలా సిద్ధం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ లో విద్యా విధానాన్ని సమూలంగా మారుస్తున్నామని స్పష్టం చేశారు. అమరావతిలోని అమృత యూనివర్సిటీ స్నాతకోత్సవానికి భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా హాజరుకాగా, మంత్రి లోకేశ్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు.



2

# క్షుద్రపూజలు చేయలేదని హరీశ్‌రావు ప్రమాణం చేసి చెప్పగలుగుతారా : అద్దంకి దయాకర్



2

క్షుద్రపూజలు ఎందుకు చేశావంటే మాజీ మంత్రి హరీశ్‌రావు తమకు లీగల్ నోటీసులు పంపుతున్నారని తెలంగాణ ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ విమర్శించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో సహా ఎవరు ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడినా వారికి లీగల్ నోటీసులు పంపారని ధ్వజమెత్తారు. హరీశ్ రావు లీగల్ నోటీసులకు లీగల్‌గానే సమాధానం చెబుతామని స్పష్టం చేశారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
గురువారం 6 ఆగష్టు 2026

## హార్ముజ్‌ను వెంటనే తెరవకుంటే... ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరికలు

హార్ముజ్ జలసంధిని వెంటనే తెరవకపోతే ఇరాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఈ అంశం పై ఇరాన్‌తో చర్చలు సాగుతున్నాయని తెలిపారు. అయితే ఇరాన్ మాత్రం అమెరికాతో ఎలాంటి చర్చలు జరగడం లేదని స్పష్టం చేసింది. దీంతో ఇరు దేశాల ప్రకటనలు పరస్పర విరుద్ధంగా మారాయి. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. హార్ముజ్ జలసంధి అంశంలో త్వరలోనే నిర్ణయం వస్తుందని చెప్పారు. "జలసంధిని వెంటనే తెరవాలి. ఒకటి రెండు రోజుల్లోనే పరిణామాలు స్పష్టమవుతాయి. లేకపోతే ఇరాన్ తీవ్ర మూల్యం చెల్లించాల్సి ఉంటుంది" అని వ్యాఖ్యానించారు. అంతకుముందు వైట్ హౌస్‌లో కూడా ట్రంప్ ఇదే అంశంపై మాట్లాడారు. ఇరాన్‌కు ఇది చివరి అవకాశం అని పేర్కొన్నారు. హార్ముజ్ జలసంధిని తెరవడంపై చర్చలు చివరి దశకు చేరుకున్నాయని చెప్పారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ వెంటనే ఖండించింది. ప్రస్తుతం అమెరికాతో ఎలాంటి చర్చలు జరపడం లేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి తెలిపారు. విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి మినహా చర్చల బృందంలోని సభ్యులంతా ఇరాన్‌లోనే ఉన్నారని వెల్లడించారు. దీని పై ట్రంప్ సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో స్పందించారు. సమావేశం కావాలని కోరుతూ, మరోవైపు చర్చలు లేవని చెప్పడం ఇరాన్ నాయకత్వం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. అయితే ఒమన్‌తో మాత్రం సంప్రదింపులు కొనసాగుతున్నాయని ఇరాన్ వెల్లడించింది. హార్ముజ్ జలసంధిలో సముద్ర రవాణా భద్రత కోసం తాత్కాలిక ఏర్పాట్ల పై చర్చలు జరుగుతున్నాయని తెలిపింది. ఈ చర్చల్లో మరే ఇతర దేశం భాగస్వామి కాదని స్పష్టం చేసింది.

## ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ నాగేశ్వరావు సురక్షితమే



నంద్యాల జిల్లాలోని ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు నాగేశ్వరరావు అదృశ్యంపై బుధవారం ఆత్మకూరు డిఎస్పి ఆర్.రామాంజనేయక్ మీడియా ముందు పలు వాస్తవ విషయాలను వెల్లడించారు. గత నెలలో తన కొడుకును హోంగార్డు నాగేశ్వరరావు విజయవాడ కళాశాలలో వదిలేసి తాను అప్పుల ఊబిలో అధికంగా ఉండటంతో ఇంట్లో ఉన్న కష్టాలను గుర్తు చేసుకుంటూ అదృశ్యమయ్యాడనే విషయాలు వదంతులు నమ్మకూడదని డిఎస్పి తెలియజేశారు. పాములపాడు పోలీస్ స్టేషన్లో హోంగార్డు నాగేశ్వరరావు భార్య సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి ముమ్మరంగా పోలీస్ సిబ్బందితో దర్యాప్తు వేగవంతంగా చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం, మహానగరాల్లో సీసీ కెమెరాల ఫుటేజ్ ద్వారా హోంగార్డు నాగేశ్వరరావు ఆచూకిని కనుగొనే విధంగా మొదటిసారిగా మిడుతూరు ఎస్సై ఓబులేసు అన్వేషణ చేపట్టడం జరిగిందని అన్నారు. రెండవ విడతలో బ్రాహ్మణ కొట్టుకూరు ఎస్సై మణికంఠ ఆధ్వర్యంలో హోంగార్డు నాగేశ్వరరావు ఆచూకీ కోసం అన్వేషణ చేయటం జరిగిందని అన్నారు. త్వరలోనే హోంగార్డు నాగేశ్వరరావు తీసుకొని వచ్చి తమ కుటుంబానికి అప్పచెప్పే విధంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఆత్మకూరు డిఎస్పి ఆర్.రామాంజి నాయక్ మీడియాకు తెలిపారు గ్రామీణ ప్రాంత ప్రజలు పోలీస్ శాఖపై వచ్చే వదంతులు అపోహలు నమ్మకూడదని వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని తెలిపారు ప్రజలకు అన్ని విధాలుగా పోలీస్ సేవలు అందించేందుకు ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు

## నిరసనల్లో పాల్గొనే యువత పట్ల అత్యంత సహనంతో వ్యవహరించాలి

కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థి ఆందోళనలు, వాటి సందర్భంగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసనల్లో పాల్గొంటున్న విద్యార్థుల పట్ల అధికారులు అత్యంత విచక్షణతో, సహనంతో వ్యవహరించాలని స్పష్టం చేసింది. హింసను అదుపు చేసే నెపంతో భద్రతా బలగాలు కూడా అంతే తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగితే పరిస్థితులు మరింత దారి తప్పే ప్రమాదముందని హెచ్చరించింది. దేశ రాజధాని ఢిల్లీతో పాటు బీహార్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్‌లలో సీజేపీ చేపట్టిన ఆందోళనలు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయని, జులై 20 నాటి నిరసనల్లో రాళ్లదాడి, హింస కారణంగా సార్వజనిక ఆస్తులకు జరిగిన నష్టానికి ఆ సంస్థనే బాధ్యులను చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కొత్త అర్జీని కూడా ఢిల్లీ తదితర ప్రాంతాల్లోని విద్యార్థి ఆందోళనలకు సంబంధించిన ప్రధాన కేసులతో సుప్రీంకోర్టు జతచేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతియుత ప్రదర్శనల సమయంలో పోలీసులు అత్యంత సంయమనం పాటించాలని సూచించిన సీజేఐ... యువత హింసాత్మక మార్గాల వైపు వెళ్లకుండా చూడటమే అధికారుల ప్రాథమిక విధి అని పేర్కొన్నారు. యువకులు అసలు ఏం కోరుకుంటున్నారు, వారి ఆవేదనకు కారణమేంటో ఓపికగా వినడమే అన్ని సమస్యలకు అత్యంత శక్తివంతమైన పరిష్కారమని వ్యాఖ్యానించారు. అయితే శాంతిభద్రతలను కాపాడే క్రమంలో లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల విచక్షణపై తమకు నమ్మకం ఉందని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నివేదికలను పరిశీలించిన పిమ్మటే ఈ విషయంలో తదుపరి నిర్ణయం తీసుకోనున్నట్లు ధర్మాసనం తెలిపింది.

# సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు గ్రీన్ సిగ్నల్

సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రేవంత్ రెడ్డి, అధికారిక పర్యటన నిమిత్తం తన పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని, విదేశాలకు వెళ్లేందుకు అనుమతించాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీని పై విచారణ జరిపిన న్యాయస్థానం, పలు షరతులతో ఆయన విదేశీ పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆగస్టు 3న జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం, సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), అమెరికా, జర్మనీ, చైనా దేశాల్లో పర్యటించవచ్చు. అయితే, ఈ పర్యటనకు న్యాయస్థానం కొన్ని షరతులు విధించింది. రూ.1 లక్ష వ్యక్తిగత పూచీకత్తుతో పాటు ఒకరి హామీని సమర్పించాలని ఆదేశించింది. పర్యటన ప్రణాళిక, ఆయా దేశాల్లో బస చేసే వివరాలను కోర్టుకు అందించాలని స్పష్టం చేసింది. వీటితో పాటు కేంద్ర విదేశాంగ శాఖ నుంచి రాజకీయపరమైన అనుమతి పొందాలని, పర్యటన ముగించుకుని తిరిగి వచ్చాక 2026 సెప్టెంబర్ 18 లోగా తన పాస్‌పోర్ట్‌ను తిరిగి కోర్టులో జమ చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. 2015లో నమోదైన ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి మొదటి నిందితుడిగా (ఏ1) ఉన్నారు. అప్పట్లో ఆయన టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వేం నరేందర్ రెడ్డికి అనుకూలంగా ఓటు వేయాలని నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్‌సన్‌కు రూ.50 లక్షలు లంచం ఇచ్చేందుకు ప్రయత్నించారనే ఆరోపణల పై 2015 మే 31న అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈ కేసులో దాదాపు నెల రోజుల పాటు జైలులో ఉన్న రేవంత్ రెడ్డికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ షరతుల్లో భాగంగా ఆయన తన పాస్‌పోర్ట్‌ను కోర్టుకు అప్పగించారు. విదేశాలకు వెళ్లాల్సి వస్తే ఏసీబీ కోర్టు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అప్పట్లో హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో రేవంత్ రెడ్డి, ఇతరులపై ఏసీబీ అధికారులు అవినీతి నిరోధక చట్టం, నేరపూరిత కుట్ర (ఐపీసీ 120బీ) కింద ఛార్జిషీట్ దాఖలు చేశారు. తనపై ఉన్న ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ దశలో ఉంది.

# విశాఖ రూపురేఖలు మార్చే మాస్టర్ ప్లాన్..

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అత్యంత కీలకమైన విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికల పై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ బృహత్ ప్రాజెక్టు ద్వారా సుమారు రూ.9.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ సమీక్షా సమావేశంలో వీఈఆర్ ప్రాజెక్టు ఆర్థిక స్వరూపాన్ని, కార్యాచరణను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొత్తం పెట్టుబడులలో భాగంగా ప్రభుత్వం రూ.3.50 లక్షల కోట్ల నుంచి రూ.4 లక్షల కోట్ల వరకు సమకూర్చాలని, మిగిలిన రూ.5.30 లక్షల కోట్లను ప్రైవేట్ రంగం నుంచి రాబట్టేలా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని లక్ష్యంగా నిర్దేశించారు. 'బేసిటీ' ప్రాజెక్టును యాంకర్ ప్రాజెక్టుగా చేసుకుని విశాఖ రీజియన్ అభివృద్ధిని చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. వీఈఆర్ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని, ప్రతి రంగాన్ని పరిగణనలోకి తీసుకుని సూక్ష్మ స్థాయి ప్రణాళికతో సమగ్రాభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి ప్రణాళిక మూలపేట పోర్టు నుంచి రాజమండ్రిలోని అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు విస్తరించి ఉండాలని ఆయన సూచించారు. ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం, హైడ్రోజన్, క్లీన్-టెక్ ఎనర్జీ వంటి కీలక రంగాల పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వివిధ ప్రాజెక్టుల ను పరస్పరం అనుసంధానించడం ద్వారానే విశాఖ ఎకనామిక్ రీజియన్ వేగంగా ప్రగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. నిధుల కన్వర్జెన్స్ పద్ధతిని అనుసరించాలని, అవసరమైన చోట వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ స్కీంను కూడా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వైఫల్యాలకు భయపడొద్దు.. కఠిన మార్గాన్నే ఎంచుకోండి: అమృత వర్సిటీ స్నాతకోత్సవంలో నారా లోకేశ్

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "యువత కేవలం ఉద్యోగార్థులుగా మిగిలిపోకూడదు, ఉద్యోగ సృష్టికర్తలుగా మారాలన్నదే మా లక్ష్యం. వారు పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, పరిశోధకులు, నాయకులుగా ఎదగాలి. ఇందు కోసం విశ్వవిద్యాలయాలను, పరిశ్రమలను మరింత దగ్గర చేస్తున్నాం. ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, యువత నేర్చుకోవడానికి, నూతన ఆవిష్కరణలు చేయడానికి, నాయకత్వం వహించడానికి అవకాశాలు కల్పిస్తున్నాం" అని వివరించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే అత్యంత ఉత్సాహభరితమైన కాలంలో విద్యార్థులు తమ వృత్తి జీవితాన్ని ప్రారంభిస్తున్నారని, గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో ఒక గొప్ప ఎకోసిస్టమ్ ను నిర్మిస్తున్నామని తెలిపారు.

**వైఫల్యాలను చూసి భయపడొద్దు**

పట్టా పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ, "ఈరోజు మీ ప్రయాణానికి ముగింపు కాదు, ఒక కొత్త ప్రయాణానికి ఆరంభం కావాలి. వైఫల్యాన్ని చూసి ఎప్పుడూ భయపడకండి. వైఫల్యం అంటే మీరు సమర్థులు కాదని కాదు, ప్రయత్నించే ధైర్యం మీకుందని అర్థం. విజయం ఎప్పటికీ ప్రయత్నం విరమించని వారినే వరిస్తుంది. ప్రపంచంలో మార్పు తేగలమనే ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగండి" అని పిలుపునిచ్చారు. ఈ డిగ్రీ కేవలం విద్యార్థులది మాత్రమే కాదని, వారి తల్లిదండ్రుల త్యాగాలు, కుటుంబ సభ్యుల మద్దతు, గురువుల మార్గనిర్దేశం కూడా ఇందులో ఉన్నాయని గుర్తుచేశారు.

**విలువలతో కూడిన విద్య అమృత ప్రత్యేకత**

అమృత యూనివర్సిటీ అందిస్తున్న విద్యను మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. "చాలా విశ్వవిద్యాలయాలు జ్ఞానాన్ని, పట్టాలను అందిస్తాయి. కానీ అమృత యూనివర్సిటీ ఆలోచించడం, నాయకత్వం వహించడం, సేవ చేయడం వంటివి నేర్పుతుంది. విద్య అంటే కేవలం కెరీర్ నిర్మించుకోవడం మాత్రమే కాదు, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించినదని ఈ వర్సిటీ విశ్వసిస్తుంది. కరుణ, విలువలతో సమాజానికి సేవ చేయడమే విద్య అంతిమ లక్ష్యమన్న పూజ్యనీయులైన 'అమ్మ' దృక్పథం ఎంతో గొప్పది" అని కొనియాడారు. జ్ఞానం మనకు నైపుణ్యాన్ని, సాంకేతికత శక్తిని ఇస్తే, కరుణ వాటికి ఒక పరమార్థాన్ని ఇస్తుందని, అదే అమృత నేర్పే అత్యున్నత పాఠమని అన్నారు.

# శ్రీశైలం-నాగార్జునసాగర్ టైగర్ ప్రాజెక్టులో ఆరు పులి గోర్లు కలకలం...!

శ్రీశైలం-నాగార్జునసాగర్ పెద్ద పులుల అరణ్యంలోని ఆత్మకూరు వన్యప్రాణి అడవి డివిజన్లో బుధవారం ఆత్మకూరు పట్టణంలో పులి గోర్లు కలకలం రేపాయి. అటవీ శాఖ అధికారుల అదుపులోకి పట్టణానికి చెందిన ఓ వ్యక్తి వద్దనుండి ఆరు పులి గోర్లు ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని విచారణ వేగవంతంగా చేపట్టినట్లు ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ ఆపావు మీడియా ముందు పలు విషయాలను వివరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలోని ఓ వ్యక్తి దగ్గర పులి గోర్లు ఉన్నాయని అటవీ శాఖ అధికారులకు సమాచారం రావడంతో వెంటనే అటవీశాఖ సిబ్బంది అప్రమత్తమై ఆ వ్యక్తి ఇంటి దగ్గరికి వెళ్లి ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా ఆ వాహనంలో ఉన్న పులి గోర్లను స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిని అదుపులోనికి తీసుకొని పూర్తి విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ పులి గోర్లను ల్యాబ్ కు పంపించి పూర్తి వివరాలతో మీడియాకు సమాచారం అందించే విధంగా అటవీశాఖ పనిచేస్తుందని ఆత్మకూరు డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అపావు మీడియాకు తెలియజేశారు.

## క్షుద్రపూజలు చేయలేదని హరీశ్‌రావు ప్రమాణం చేసి చెప్పగలుగుతారా : అద్దంకి దయాకర్

హరీశ్‌రావు లీగల్ నోటీసులకు లీగల్‌గానే సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో అద్దంకి దయాకర్ మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో తమను జైల్లలో పెట్టినా పోరాటాలు చేశామని తెలిపారు. ఆయన ఎందుకు భయపడుతున్నారు?, ఆ అవసరం ఎందుకొచ్చిందో ఆలోచించుకోవాలని అన్నారు. గత ఏడాది శివమొగ్గకు వెళ్లేటప్పుడు సెక్యూరిటీ ఆఫీసులో పోలీస్ అధికారిగా చెప్పుకొని ఆయన వెళ్లాడనే సమాచారం తమకు ఉందని తెలిపారు. పవిత్ర క్షేత్రాల దగ్గరే క్షుద్రశక్తుల పూజలు చేసే అవకాశం కూడా ఉంటుందని చెప్పుకొచ్చారు. రెండోసారి క్షుద్రపూజలకు హరీశ్‌రావు సిద్ధమవుతున్నారనే సమాచారంతోనే తాము గత విషయాలను బయటపెట్టామని పేర్కొన్నారు.

**లీగల్ నోటీసులకు భయపడేవాళ్లం కాదు..**

అమ్మవారి మీద ప్రమాణం చేసి క్షుద్రపూజలు చేయలేదని హరీశ్‌రావు చెప్పగలుగుతారా? అని అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. హరీశ్‌రావు లీగల్ నోటీసులకు తాము భయపడేవాళ్లం కాదని చెప్పారు. కోర్టులు, రాజ్యాంగం మీద తమకు నమ్మకం ఉందని తెలిపారు. ఆయనపై చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నామని అన్నారు. పిచ్చి ప్రేలాపనలు చాలామంది చేస్తున్నారని... తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. క్షుద్రపూజలు లాంటి పనికిమాలిన పనులు చేసినప్పుడు మందలించాల్సింది పోయి తమను విమర్శిస్తున్నారా? అని దుయ్యబట్టారు. తెలంగాణలో శాంతి, ప్రజల మంచి కోసం పూజలు చేసినట్లు ఆయన మాట్లాడుతున్నారా.? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా హరీశ్‌రావు తన తప్పు తెలుసుకోవాలని హితవు పలికారు. అఘోర కాళీ అమ్మవారిపై ప్రమాణం చేసి తాను ఎలాంటి పూజలు చేయలేదని చెప్పాలని అన్నారు. లేదంటే తెలంగాణ సమాజానికి అఘోర కాళీ దేవాలయం వద్ద ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు.

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పొలిటికల్ కమెడియన్..**

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఏ గుడి ఎక్కడుందో కూడా తెలియడం లేదని అద్దంకి దయాకర్ విమర్శించారు. తాము తిరుచ్చి అఘోర కాళీ గురించి మాట్లాడుతుంటే, ఆయన ఘట్‌కేసర్ కాళీ ఆలయం గురించి చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రవీణ్ కుమార్ పొలిటికల్ కమెడియన్ అని సెటైర్లు గుప్పించారు. ఆయన వ్యవహారాల గురించి అమెరికాలో కూడా చర్చ జరుగుతోందని అన్నారు. తన మాటల్లో నిజాయితీ ఉంటుందని చెప్పుకొచ్చారు. తాను ఒక ప్రకటన చేశానంటే అందులో చిత్తశుద్ధి ఉంటుందని తెలిపారు. తాను పీడితుల కోసం కొట్లాడానని చెప్పారు. హరీశ్‌రావు, ఆయన మామ, బావమరిది ఇంట్లో పడుకునప్పుడు తాను తెలంగాణ కోసం కొట్లాడానని వ్యాఖ్యానించారు. చిల్లరగాళ్లతో సోషల్ మీడియాలో తన గురించి ట్రోల్ చేస్తే భయపడతానా? అని ప్రశ్నించారు.

**హరీశ్‌రావు మీద జాలి, సానుభూతి కలుగుతోంది..**

హరీశ్‌రావు మీద జాలి, సానుభూతి కలుగుతోందని అద్దంకి దయాకర్ చెప్పారు. కల్వకుంట్ల కుటుంబం నుంచి హరీశ్‌రావును పక్కన పెట్టారని ఆరోపించారు. ఆ విషయం ఆయనకు కూడా తెలుసునని అన్నారు. బేతాళ మాంత్రికుడిలా హరీశ్‌రావు వ్యవహరిస్తున్నారని సెటైర్లు గుప్పించారు. ప్రజలను ప్రేమించడం ఆయన తెలుసుకోవాలని సూచించారు. తెలంగాణను అభివృద్ధి చేయడం కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఆరాటపడుతున్నారని చెప్పుకొచ్చారు. ఛిద్రమైన తెలంగాణ ఆర్థిక వ్యవస్థను తమ ముఖ్యమంత్రి సరిదిద్దే పనిలో ఉన్నారని తెలిపారు. ఆయనకు చెడ్డపేరు రావాలని, వర్షాలు రావొద్దని హరీశ్‌రావు పిచ్చి పూజలు చేస్తున్నారని అద్దంకి దయాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR


# ఈ నెల 8,9వ తేదీలలో జరిగే సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి




ఆత్మకూరు ఆగస్టు 5 వార్త సాక్ష్యం

ఈ నెల 8,9వ తేదీలలో ఆత్మకూరు పట్టణంలో డాక్టర్ ఏ. ధనుంజయ మీటింగ్ హాల్ లో జరుగు సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ రణధీర్, మండల కార్యదర్శి పి. సుధాకర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో ఆగష్టు 8,9వ తేదీ లలో సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగు తుంది. ఈ శిక్షణా తరగతులకు గ్రామస్థాయి, పట్టణ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త సానుభూ తిపరులు తప్పక పాల్గొనాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమ ంలో పలు అంశాలపై చర్చించడం జరుగుతుం దన్నారు. ఈ రాజకీయ శిక్షణా తరగతులను జిల్లా నాయకులు బోధిస్తారని కావున ఈ కార్యక్రమానికి ప్రతి పార్టీ సభ్యుడు పాల్గొని జయప్రదం చేసి పాలకుల విధానాల పైన, రోజురోజుకు ప్రజలపై వేస్తున్న బారాలకు వ్యతిరేకంగా, నిరుద్యోగ సమస్య పరిష్కారం కొరకు ప్రజలను పోరాటాలకు సిద్ధం చేసేందుకు ఈ రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగ పడతాయని వారు అన్నారు. ఈ సమావే శంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, షైక్ ఇస్మాయిల్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం - సిడిపిఓ కోటేశ్వరమ్మ





ఆత్మకూరు ఆగస్టు 5 వార్త సాక్ష్యం

తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లిపాలు పట్టించాలని ఐసిడి ఎస్, సిడిపిఓ, కోటేశ్వరమ్మ, సూపర్వైజర్ కోమల లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని నల్లమల్ల అటవీ సమీపంలో బైర్లూటి, సంజీవనగర్ తండా అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో వారు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆత్మకూరు సిడిపిఓ మాట్లాడుతూ తల్లి పాలు ఇవ్వడంతో తల్లికి బిడ్డకు అవినాభావ సంబంధం ఏర్పడడంతో పాటు పిల్లలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని సూచించారు. గర్భిణీలు మంచి పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని గర్భనీలు, బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలో ఇచ్చే పాలు, గుడ్లు తో పాటు ఇతర సేవలను పొందాల న్నారు. క్రమం తప్పకుండా గర్భణీలు, బాలింతలు వైద్య పరీక్షలు నిర్వహిం చుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రాణి, కుమారి బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

-ప్రభుత్వం తక్షణమే పీఎఫ్ అమలు చేయాలి
-స్వచ్ఛభారత్ కార్మికులకు పదివేల, జీతం ఇవ్వాలి
-టెండర్ విధానం రద్దు రద్దు చేసే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి
-నంద్యాల జిల్లా సిఐటియు అధ్యక్షులు వి. ఏసురత్నం




నంద్యాల ఆగస్టు 5 వార్త సాక్ష్యం

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి పిఎఫ్ వెంటనే అమలు చేయాలి టెండర్ విధానం రద్దు చేయాలని స్వచ్ఛభారత్ కార్మికులకు పదివేల రూపాయలు వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసురత్నం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో. సిఐటియు జిల్లా నాయకులు మాటా ్డుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఎన్ ఎం ఆర్ మరియు గ్రీన్ అంబాసిడర్లకు మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా జీతాలు చెల్లించాలని టెండర్ విధానం రద్దు చేయాలని అన్ని గ్రామ పంచా యతీలలో కార్మికులకు పిఎఫ్ వెంటనే అమలువారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీలను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతామని ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఊరువాడ చాటింపు చేస్తున్నా రు పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు చేపట్టి 25 నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు పంచా యతీ కార్మికుల సమస్యల పైన స్పందన లేదు . జిల్లాలో పంచాయతీ కార్మికులకు స్వచ్ఛభారత్ కార్మి కులకు నెలలు తరబడి వేతనాలు బకాయిలు ఉన్నవి . బకాయిలు జీతాలు ఇచ్చి కార్మికుల ఆకలి బాధలు తీర్చింది లేదు సుప్రీంకోర్టు హైకోర్టులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పులు చెప్పిన రాష్ట్ర పాలకులకు ఏమాత్రం పట్టడం లేదు గ్రామపం చాయతీ కార్మికుల పోరాట ఫలితంగా 1999లో ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 551 లో పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని గుర్తింపు కార్డులు ఈపీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని తీర్పు ఇచ్చిన ఎ క్కడ అమలుకు నోచుకో వడం లేదు. కార్మికులకు ఉపయోగపడే పథకాలన్నీ గత27 సంవత్సరాలుగా ప్రభుత్వాలు గాలికి వదిల ేసాయి కానీ కార్మికుల మెడకు ఉచ్చుబి గించే టెండర్ల విధానం మాత్రం బలవంతంగా అమలు చేస్తున్నారు ఎన్ఎంఆర్లకు జీవో నెంబర్ 142 ప్రకారం ప్రభుత్వమే జీతాలు చెల్లించాలి కానీ పెరుగు తున్న ధరలకు అనుగుణంగా జీతాలు చెల్లించడం లేదు డిఏ వర్తింప చేయడం లేదు . గ్రీస్ గ్రీన్ అంబాసిడర్లకు పదివేల రూపాయలు అమలు చేయాలని సర్క్యులర్ వచ్చిన నేటికి జిల్లాలో పాలకులు ఉన్నతాధికారులు అమలు చేయడం లేదు జీతాలు ప్రతినెల చెల్లించడం లేదు స్వచ్ఛభారత్ కార్మికులకు 4 నుండి 18 నెలల వేతనాలు బకాయిలు ఉన్నాయి అడిగితే బకాయి వేతనాలు అడిగితే అధికారుల బెదిరింపులు చిత్కా రాలు కొన్నిచోట్ల అక్రమ తొలగిం పులకు పాల్పడు తున్నారు మున్సిపల్ కార్మికులతో పాటు సమానంగా గ్రామపంచాయతీ కార్మికులు కూడా పనిచేస్తున్నారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల జీతాలు నెలకు 21 వేల రూపాయలు ఉన్నవి వాటి ప్రకారమే గ్రామపం చాయతీ కార్మికులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు గత 27 ఏళ్లుగా బలవం తంగా అమలు చేస్తున్న టెండర్ల విషయంలో 2015లో మరియు 2023లో రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు ముందు నుండి పనిచేస్తున్న కార్మికులకు టెండర్లు అవసరం లేదని వారిని విధుల్లో కొనసాగి ంచాలని పంచాయ తీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కమిషనర్లు అన్ని జిల్లా కలెక్టర్లకు మరియు జిల్లా పంచాయతీ అధికారులకు ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఎక్కడ కూడా హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయడం లేదు కోర్టు తీర్పులకే దిక్కు లేకుండా పోయింది. వెంటనే టెండర్ విధానాన్ని రద్దు చేయాలి కాబట్టి పంచాయతీ స్వచ్ఛ భారత్ కార్మికులు పిఎఫ్ అమలు చేయాల నివారు కోరారు మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా పంచాయతీ కార్మికులకు ఎన్ఎంఆర్ గ్రీన్ అంబాసిడర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలి బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలి టెండర్లకు సంబంధించి హైకోర్టు తీర్పును అమలు చేయాలి కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఈపీఎఫ్ ఈఎస్ఐ గ్రాచుటీ పెన్షన్ సెలవులు అమలు చేయాలి దహన సంస్కారాలకు 20000 రూపా యలు చెల్లించాలి సాధారణ మృతిక 5 లక్షల రూపా యలు ప్రమాద మృతులకు 10 లక్షలు ఇవ్వాలి . కుటుంబ సభ్యులకు ఉద్యోగము పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలి ప్రభుత్వాలు మారుతున్నారు పాలకు లు మారుతు న్నారు గ్రామపంచాయతీ కార్మికుల జీవితాల్లో ఎటువంటి మార్పు లేదు ఇప్పటికైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పంచాయతీ కార్మికులకు గ్రీన్ అంబాసిడర్లకు కనీస వేతనాలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. పిఎఫ్ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డిపిఓలను కలిసిన చేస్తామని వాగ్దానమే తప్ప ఆచరణలో పిఎఫ్ అమలు కావడం లేదు 30 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి రక్షణ లేకుండా రిటైర్డ్ అవుతు న్నారు ప్రభుత్వము గ్రామపంచాయతీ కార్మికు లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి పిఎఫ్ అమలు చేయాలి టెండర్ విధానం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు

## ఎల్ఐసి లో ప్రభుత్వ వాటాల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ

-దేశవ్యాప్త నిరసన ప్రదర్శన జయప్రదం చెయ్యండి
-ఆత్మకూరు ఎల్ఐసి ఉద్యోగుల సంఘం. అధ్యక్షులు పి. విజయ్ కుమార్



ఆత్మకూరు ఆగష్టు5 వార్త సాక్ష్యం

ఈనెల 4, 5 తేదీలలో కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి లోని తన వాటాలలో 6.5% శాతం అమ్మడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు ఎల్ఐసి ఉద్యోగుల సంఘం బ్రాంచ్ అధ్యక్షులు పి.విజయ్ కుమార్ అన్నారు. డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ జి.నాగన్న బుధవారం పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎల్ఐసి ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్త పిలుపు మేరకు తాజా వాటాల అమ్మకం వల్ల ఎల్ఐసి లో ప్రభుత్వ వాటా 90 శాతానికి చేరుకుంటుందని అన్నారు. ఈ చర్యతో ప్రపంచ స్థాయి ఎల్ఐసి సంస్థను బలోపేతం చేయాలన్న బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పుకుంటున్నట్టు అర్థం అవుతుందని అన్నారు. సెబీ నిబంధనలను సాకుగా చూపుతున్న ప్రభుత్వం వాస్తవానికి తన ఆర్థికలోటును పూడ్చుకునేందుకే ఈ చర్యకు పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ నేతలు జబిబుల్ల,అమీర్, నాగేంద్ర,పరమేష్,సుమంత్, ప్రవీణ్,లియాఖి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## వీరాపురం గ్రామంలో రెండేళ్ల పరిపాలన కార్యక్రమం

-ఇంటింటికీ చేరుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు
-ప్రజలతో మమేకమవుతున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య



కొత్తపల్లి ఆగస్టు 5 వార్త సాక్ష్యం

కొత్తపల్లి మండల పరిధిలోని వీరాపురం గ్రామంలో నిర్వహించిన “రెండేళ్ల ప్రజాపాలన -- సంక్షేమం, అభివృద్ధి” ఇంటింటి ప్రచార కార్యక్రమంలో బుధవారం నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య హాజరయ్యారు ఈ సందర్భంగా రాష్ట్ర కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సేవలు, సంక్షేమ ఫలాలు మరింత చేరువయ్యేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామస్తులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, సూచనలు తెలుసుకొని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల నాయకులు, కన్వీనర్ లింగస్వామి గౌడ్, నందికొట్కూరు అబ్జర్వర్ వెంకట శివుడు, క్లస్టర్ ఇంచార్జ్, నారపరెడ్డి కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొక్కెరంచ గ్రామంలో 34వ యూనిట్ సమావేశం



ఆగస్టు 5 కొత్తపల్లి వార్త సాక్ష్యం

తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మాండ్ర శివానందరెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయ సూర్య ఆదేశాల మేరకు బుధవారం కొత్తపల్లి మండల పరిధిలో కొక్కెరంచ గ్రామంలో 34.వ యూనిట్ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జి, నారపురెడ్డి యూనిట్ ఇంచార్జ్ చల్లా వెంకటేష్, బూతు ఇంచార్జిలు లక్ష్మణ గౌడు, చిన్న స్వాములు, రవి, నాగరాజు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు ఆగస్టు 5 వార్త సాక్ష్యం



అనారోగ్యంతో బాధపడుతున్న ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.3.33 లక్షల విలువైన ఎల్ఓసీలు మంజూర య్యాయి. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో ఈ సహాయం అందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, పేద ప్రజలకు అవసరమైన వైద్య సహాయం అందించడంలో సీఎంఆర్ఎఫ్ కీలకంగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి బాధితుడికి ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చినా అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# తల్లిపాలే శిశువుకు రక్షణ



కర్లపాలెం ఆగస్టు 5 వార్త సాక్ష్యం

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా కర్లపాలెం సెక్టార్ ఎంవీ రాజుపాలెంలోని బంగారురెడ్డిపాలెం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగమల్లేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు ఇవ్వడం వల్ల అవసరమైన పోషకాలు, విటమిన్లు, వ్యాధి నిరోధక శక్తి సమృద్ధిగా లభిస్తాయని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లుల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎ. శివ నాగలక్ష్మి, డి. అరుణతో పాటు గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

# ఇన్నర్ రింగ్ రోడ్ పనులు వేగవంతం చేయాలి



గుంటూరు, ఆగస్టు 5 వార్త సాక్ష్యం

గుంటూరు నగరంలోని ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-3 పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రాజెక్టు పురోగతిని పరిశీలించిన ఆయన, నగర ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా ఈ రహదారి నిలుస్తుందని పేర్కొన్నారు. రహదారి విస్తరణకు అడ్డంకిగా ఉన్న 16 విద్యుత్ స్తంభాల మార్పిడిని వారం రోజుల్లో పూర్తి చేయాలని ట్రాన్స్‌కో, సీపీడీసీఎల్ అధికారులకు సూచించారు. అలాగే ఎన్ఎస్పీ కాలువ విస్తరణకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని, హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఎత్తు పెంపు పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్ విస్తరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, స్థలాల బదిలీ, యుటిలిటీల మార్పిడి పనులను శాఖల మధ్య సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. పనుల నాణ్యత, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ట్రాఫిక్ ఏర్పాట్లు చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.

# సంక్షేమమే ప్రభుత్వ బలం



వేమూరు ఆగస్టు 5 వార్త సాక్ష్యం

“రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం” ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు బుధవారం వేమూరు మండలం వరాహపురం గ్రామంలో పర్యటించి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వారి సమస్యలు, సూచనలను తెలుసుకుని మై టిడిపి యాప్ లో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లికి వందనం, మహిళా శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం--2, ఎన్‌టీఆర్ భరోసా, వైద్య సేవలు తదితర పథకాల ద్వారా వరాహపురం గ్రామానికి రూ. 3.58 కోట్లకు పైగా సంక్షేమ ప్రయోజనాలు అందాయని తెలిపారు. అలాగే గ్రామంలో రహదారులు, వెల్‌నెస్ సెంటర్, గృహ నిర్మాణాలు వంటి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా కూటమి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలవాలని ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, సీయూబీ ఇన్‌ఛార్జ్‌లు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన









**-ఆత్మకూరులో శాస్త్రవేత్తల బృందం రైతులు సాగు చేసే పంట పొలాలపై పర్యవేక్షణ**

ఆత్మకూరు ఆగస్టు 5 వార్త సాక్ష్యం

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని ఎస్.వి.నగర్, కురుకుంద, వడ్లరా మాపురం, సిద్దాపురం గ్రామాల్లో ఆచార్య, ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల వారి ఆధ్వర్యంలో ప్రస్తుత వర్షాభావ పరిస్థితులపై గ్రామీణ ప్రాంత రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు ముందుగా ఆత్మకూరు మండలం వ్యవసాయ శాఖ అధికారులు కే. హేమలత ఆధ్వర్యంలో జిల్లా శాస్త్రవేత్తల బృందం విస్తృతంగా రైతులు సాగుచేసిన పంట పొలాలలో పర్యవేక్షణ చేశారు ఈ కార్యక్రమానికి జిల్లా ఆత్మ పి.డి. శ్రీ. బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఆత్మ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఎల్ నినో ప్రభావం వల్ల రైతులకు ఫీల్డ్ విజిట్లు ఏర్పాటు చేస్తామని, దీని ద్వారా రైతులకు అవగాహన కలుగుతుందని తెలిపారు. అలాగే ఏ పంటలు వేయాలో ఆదర్శ రైతుల ద్వారా తెలుసుకోవచ్చని, వాటిని మీరు పాటించవచ్చని తెలియజేశారు. ప్రొఫెసర్ డాక్టర్. విజయభాస్కర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్. మంజునాథ్ మాట్లాడుతూ నేల తేమను కాపాడు కోవడానికి మల్చింగ్ పద్ధతులు పాటించాలని, సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. బెట్ట పరిస్థితుల్లో పంటకు ఫోలియర్ పోషకాల పిచికారీ ప్రాముఖ్యతను, చీడపీడల నుండి పంటను ఎలా కాపాడుకోవాలో వివరించారు. నీటి ఆదా కోసం సాలు మార్చి నీళ్లు పెట్టడం, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ పద్ధతులను వినియోగించాలని సూచించారు. 19:19:19 మరియు కనౌ 3 లను 15 రోజులకు ఒకసారి రెండు సార్లు పిచికారీ చేయాలని, దీని ద్వారా ఈ బెట్ట పరిస్థితుల్లో పంటను కాపాడు కోవచ్చని తెలియజేశారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సీనియర్ సైంటిస్ట్ డాక్టర్. మోహన్ విష్ణు,మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ మార్పులకు అనుగుణంగా ఎల్ నినో ప్రభావం ఉందని తెలిపారు. ఈ పరిస్థితులలో రైతులు ఈ వాతావరణానికి అనుకూలమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని, విత్తనాల ప్రాముఖ్యత ఏమిటి, వాటిని ఎలా కొనుగోలు చేయాలి, నకిలీ విత్తనాలను ఎలా గుర్తించాలో వివరించారు. సైంటిస్ట్ డాక్టర్. ఫరీదా మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల పంటను ఎలా కాపాడుకోవాలో సూచించారు. అలాగే ఎరువుల ప్రాముఖ్యత గురించి, ఎరువులను ఎలా, ఎప్పుడు, ఎంత మోతాదులో వేయాలో వివరించారు. ప్రస్తుత పరిస్థితులకు సరిపోయే మోతాదులో ఎరువులు వేసుకుంటే పంటను రక్షించుకోవచ్చని తెలియ జేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల నేల సారాన్ని ఎలా కాపాడుకోవాలో, మల్చింగ్ ద్వారా తేమను ఎలా కాపాడాలో వివరించారు. ఎరువులను తప్పనిసరిగా మట్టి పరీక్ష చేయించి వేయాలని సూచించారు. ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారిని కె. హేమలత మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని, శాస్త్రవేత్తలు చెప్పిన సూచనలు పాటించాలని తెలిపారు. అధిక నీటిని తీసుకునే పంటలకు బదులు తక్కువ నీటిని తీసుకునే పప్పు ధాన్యపు పంటలు, చిరుధాన్యపు పంటలను సాగు చేయాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ. రాజశేఖర్, ఏ.ఈ.ఓ. సతీష్ ఏ.ఈ.ఓ. మహేష్, వి.ఏ.ఏ. అశోక్, సాజిద్ బాషా, రామాంజనేయులు, ఎం.పి.ఈ.ఓ. ముర్తుజావలి మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం.. ఎమ్మెల్యే యరపతినేని



గురజాల ఆగస్టు 5 వార్త సాక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న భూ సమస్యలు, రెవెన్యూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ సదస్సులు ప్రజల్లో విశ్వాసాన్ని కల్పిస్తున్నాయి. ముఖ్యంగా దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ రికార్డుల సవరణలు, పట్టాదారు పాస్‌బుక్స్, వారసత్వ మార్పులు, సరిహద్దు వివాదాలు, ఆక్రమణలు, ఇతర రెవెన్యూ సంబంధిత సమస్యలను వేగవంతంగా పరిష్కరించడమే ఈ సదస్సుల ప్రధాన ఉద్దేశంగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్ల తహసీల్దార్ (ఎంఆర్వో) కార్యాలయంలో బుధవారం రెవెన్యూ క్లినిక్ సదస్సు నిర్వహించారు. సదస్సుకు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న భూ సమస్యలను ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగకుండా, రెవెన్యూ క్లినిక్ సదస్సుల ద్వారా ఒకే వేదికపై స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. అనంతరం ఆర్డీఓ మురళీకృష్ణ, తహసీల్దార్ మధుబాబు, ఎంపీడీఓ విష్ణు చిరంజీవి, పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసరావు తదితర అధికారులు ప్రజల నుంచి అందిన వినతులను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ క్లినిక్ సదస్సులు గ్రామీణ ప్రాంత ప్రజలకు భూ సంబంధిత సమస్యల పరిష్కారంలో మరింత ఉపయోగకరంగా మారుతున్నాయని, పెండింగ్‌లో ఉన్న వివాదాలను వేగంగా పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అధికారులు తెలిపారు.

# జనగణన హ్యాండ్‌బుక్‌లో తప్పులు ఉండొద్దు



నరసరావుపేట, ఆగస్టు 5 వార్త సాక్ష్యం

పల్నాడు జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ ప్రచురణలో ఎలాంటి తప్పులు జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గుర్రం జాషువా సమావేశ మందిరంలో నిర్వహించిన జనగణన శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామాలు, పట్టణాలు, జిల్లా కేంద్రాల్లో సమగ్రంగా వివరాలను సేకరించి ఖచ్చితమైన సమాచారంతో హ్యాండ్‌బుక్ రూపొందించాలని అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారులకు సూచించారు. జనగణన ప్రక్రియలో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ జనగణన విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు జనగణన విధానాలు, డేటా నమోదు, నివేదికల తయారీపై అధికారులకు శిక్షణ ఇచ్చారు.

# పరిశుభ్రతకు ప్రజల సహకారం తప్పనిసరి



కర్లపాలెం ఆగస్టు 5 వార్త సాక్ష్యం

కర్లపాలెం పంచాయతీ పరిధిలోని బుద్ధం రోడ్డులో పాత తుంగభద్ర సమీపంలో బుధవారం స్వచ్ఛ పదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు జాతీయ రహదారి పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజలు చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా పారిశుద్ధ్య కార్మికులకు ఇంటి వద్దే అందజేయాలని సూచించారు. గృహాల వద్దకు వచ్చే సిబ్బందికి తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రతి ఇంటి వద్ద మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గుంటూరు ఛానల్ కాలువ పనులు పూర్తి చేయాలి... ఎమ్మెల్యే ఏలూరి

-రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకుడు వల్ల రామ్మోహన్..

పర్చూరు ఆగస్టు 5 వార్త సాక్ష్యం

పర్చూరు నియోజకవర్గ రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని గుంటూరు ఛానల్ ఆధునికీకరణ, పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘ నాయకుడు కొల్లా రాజమోహన్‌రావు కూడా పాల్గొని రైతుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.గుంటూరు ఛానల్ పనులు పూర్తయితే పర్చూరు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల రైతులకు సాగునీరు సమృద్ధిగా అందడంతో వ్యవసాయం మరింత స్థిరపడుతు ందని ప్రతినిధులు వివరించారు. కాలువ మరమ్మ తులు, ఆధునికీకరణ ద్వారా నీటి వృథా తగ్గి, చివరి ఆయకట్టు వరకు సాగునీరు చేరే అవకాశం ఉంటుందని తెలిపారు. దీంతో పంటల దిగుబడులు పెరగడంతో పాటు రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుప డుతుందని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



మాట్లాడుతూ, పర్చూరు నియోజకవర్గ ప్రజల అభ్యున్నతే తన ధ్యేయమని, రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. గుంటూరు ఛానల్ పనులు పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా భూగర్భ జలాల మట్టం పెరిగి తాగునీటి సమస్య కూడా గణనీయంగా తగ్గే అవకాశముందని చెప్పారు.రైతుల విజ్ఞప్తిని మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూ లంగా స్వీకరించి, గుంటూరు ఛానల్ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.రైతు సంక్షేమం, సాగునీటి వసతుల కల్పన, అభివృద్ధి పనుల అమలులో ఎల్లప్పుడూ ముందుండే ప్రజా ప్రతినిధిగా ఏలూరి సాంబశివరావు మరోసారి రైతుల తరపున ప్రభుత్వ దృష్టికి కీలక అంశాన్ని తీసుకెళ్లడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆగస్టు 17 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై కఠిన నిషేధం

గుంటూరు, ఆగస్టు 5 వార్త సాక్ష్యం

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఆగస్టు 17 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (ఎస్‌యూపీ) నిషేధాన్ని కఠినంగా అమలు చేయనున్నట్లు నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ ప్రకటించారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నిషేధం అమలుకు సంబంధించి బుధవారం నగరంలోని అన్ని వార్డు సచివాలయాల పరిధిలో ఎన్విరాన్‌మెంట్ కార్యదర్శులు, ప్రజారోగ్య అధికారులు, పారిశుధ్య సిబ్బందితో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కమిషనర్ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్లు, హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్‌వైజర్లతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆగస్టు 17 తర్వాత ఈ కమిటీ నగరవ్యాప్తంగా ప్లాస్టిక్ తయారీ, నిల్వ, రవాణా, విక్రయం, వినియోగాన్ని పూర్తిగా అరికట్టే దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలతో గోదాములు, హోల్‌సేల్, రిటైల్ దుకాణాలు, షాపింగ్ సముదాయాలు, వీధి వ్యాపారుల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తనిఖీల్లో నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు గుర్తిస్తే వాటిని వెంటనే జప్తు చేయడంతో పాటు 'స్వచ్ఛ గుంటూరు యాప్' ద్వారా అక్కడికక్కడే భారీ జరిమానాలు విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు. నిబంధనలను పదేపదే ఉల్లంఘించే వ్యాపారులు, సంస్థలపై చట్టపరమైన




చర్యలు కూడా తీసుకుం టామని స్పష్టం చేశారు. నిషేధం విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని పేర్కొన్న కమిషనర్,అన్ని వార్డుల్లో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావం ెణానికి, ప్రజారోగ్యానికి కలిగే నష్టాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వస్త్ర సంచులు, కాగితపు సంచులు, జూట్ బ్యాగులు వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాల వినియోగాన్ని ప్రోత్సహిస్తామని చెప్పారు. ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన, ప్లాస్టిక్ రహిత గుంటూరు నగర నిర్మాణంలో ప్రజలు, వ్యాపారులు, వాణిజ్య సంస్థల ప్రతినిధులు స్వచ్ఛందంగా సహకరించాలని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ విజ్ఞప్తి చేశారు.

# 15లోపు ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కారం



గుంటూరు, ఆగస్టు 5 వార్త సాక్ష్యం

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్‌ఆర్‌ఎస్) కింద అందిన అన్ని దరఖాస్తులను ఈ నెల 15లోగా పరిష్కరించాలని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. వార్డు సచివాలయాల వారీగా ప్లానింగ్ కార్యదర్శులు తమ లాగిన్‌లలో ఉన్న దరఖాస్తులను పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని సూచించారు. నగరాన్ని పోస్టర్ ఫ్రీ సిటీగా ప్రకటించిన నేపథ్యంలో గోడలపై పోస్టర్లు అతికించకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలతో పాటు పోలీసు కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే భవన నిర్మాణ సామగ్రిని రోడ్లపై వేయకుండా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే నిర్మాణ సామగ్రిని స్వాధీనం చేసుకుని జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే భవన నిర్మాణ అనుమతిని కూడా రద్దు చేయాలని స్పష్టం చేశారు.నక్షా సర్వేను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, బృందావన్ గార్డెన్స్, తారకరామనగర్, కేవీపీ కాలనీల్లో రోడ్డు విస్తరణకు అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

# జర్నలిజం డిప్లొమాకు దరఖాస్తుల ఆహ్వానం

విజయవాడ, ఆగస్టు 5 వార్త సాక్ష్యం



వర్కింగ్ జర్నలిస్టులు, జర్నలిజంపై ఆసక్తి ఉన్న డిగ్రీ ఉత్తీర్ణులకు సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఆరు నెలల జర్నలిజం డిప్లొమా కోర్సుకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ తెలిపారు. జర్నలిజంలో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఈ కోర్సును రూపొందించినట్లు పేర్కొన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్లు, వివిధ విశ్వవిద్యాలయాల జర్నలిజం అధ్యాపకులు, సీనియర్ జర్నలిస్టులతో కూడిన బోర్డ్ ఆఫ్ స్టడీస్ కోర్సు రూపొందించిందన్నారు. రిటైర్డ్ అధ్యాపకులు, అనుభవజ్ఞులైన జర్నలిస్టులు ఆన్‌లైన్ ద్వారా శిక్షణ అందిస్తారని తెలిపారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతిరోజూ ఉదయం రెండు తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. కోర్సు పూర్తయ్యాక అసైన్‌మెంట్లు, పరీక్షల ఆధారంగా ఫలితాలు ప్రకటించి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిప్లొమా సర్టిఫికెట్ అందజేస్తుందని వివరించారు. వర్కింగ్ జర్నలిస్టులకు రూ.2,000, ఇతర అభ్యర్థులకు రూ.2,500 ఫీజు నిర్ణయించినట్లు తెలిపారు. దరఖాస్తులను ఆగస్టు 20లోగా సి.ఆర్. మీడియా అకాడమీ కార్యాలయానికి పంపాలని సూచించారు. సెప్టెంబర్ తొలి వారంలో తరగతులు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు.

# బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని డిమాండ్

-మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి

గురజాల ఆగస్టు 5 వార్త సాక్ష్యం



జానపాడు--పిడుగురాళ్ల రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే వేగవంతం చేయాలని, లేకుంటే ప్రజా ఉద్యమానికి దిగుతామని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, 2019లో వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జానపాడు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.50 కోట్ల వ్యయంతో జానపాడు--పిడుగురాళ్ల రైల్వే బ్రిడ్జిని మంజూరు చేయించి, టెండర్లు పూర్తి చేసి శంకుస్థాపనతో పాటు రోడ్డు విస్తరణ పనులను కూడా చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినా బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ఇప్పటివరకు పనులను సమీక్షించారా అని ప్రశ్నించారు.వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో దాచేపల్లి--మాచర్ల జాతీయ రహదారిని రూ.400 కోట్లతో పూర్తి చేశామని, పిడుగురాళ్ల బైపాస్‌ను రూ.70 కోట్లతో నిర్మించామని, రూ.215 కోట్లతో మెడికల్ కళాశాల పనులను 90 శాతం పూర్తి చేశామని చెప్పారు. అలాగే గురజాల నియోజక వర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను రూ.70 కోట్లతో 'నాడు--నేడు' పథకం కింద అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రూ.50 కోట్ల వ్యయంతో చేపట్టిన రైల్వే బ్రిడ్జి నిర్మాణాన్ని కూడా పూర్తిచేయలేకపోతోందని ఆరోపించారు. నెలరోజుల్లో స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ అధికారులతో సమీక్ష నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమం చేపడతామని కాసు మహేష్‌రెడ్డి హెచ్చరించారు.

# ప్రజల మన్ననలు పొందే అధికారులుగా ఎదగాలి




గుంటూరు, ఆగస్టు 5 వార్త సాక్ష్యం

గ్రూప్-1 యువ అధికారులు నిబద్ధతతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందే అధికారులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 2026 గ్రూప్-1 బ్యాచ్ అభ్యర్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సమస్యల మూలాలను గుర్తించి దీర్ఘకాలిక పరిష్కారాలు చూపే వైఖరి అలవర్చుకోవాలని సూచించారు. విశాల దృక్పథం, వృత్తి ధర్మం, ఫలితాల సాధనే లక్ష్యంగా పనిచేయాలని, ప్రతి అధికారి తన పదవికి న్యాయం చేయాలన్నారు. ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేస్తే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలతో పాటు వ్యక్తిగత జీవితాన్ని సమతుల్యం చేసుకోవాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వివిధ ప్రాంతాలు, శాఖల్లో పనిచేసే అవకాశాన్ని అనుభవంగా మలుచుకోవాలని చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి శాఖల మధ్య సమన్వయం అవసరమని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మానవ వనరుల సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# పోలీసుల విస్తృత తనిఖీలు



వినుకొండ ఆగస్టు 5 వార్త సాక్ష్యం

రానున్న పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు గంజాయి విక్రయాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే లక్ష్యంతో వినుకొండ పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో పోలీసులు బుధవారం విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. గుంటూరు రేంజ్ ఐజీ ఆదేశాల మేరకు నరసరావుపేట డీఎస్పీ హనుమం తరావు ఆధ్వర్యంలో సుమారు 100 మంది పోలీసు సిబ్బంది ఇంటింటి తనిఖీలు చేపట్టి అనుమానితులను, వాహనాలను పరిశీలించారు. తనిఖీల్లో సరైన పత్రాలు లేని మూడు ఆటోలు, పలు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలకు సంబంధించి సాయంత్రంలోగా చెల్లుబాటు అయ్యే పత్రాలు సమర్పించకపోతే కోర్టులో హాజరుపరుస్తామని డీఎస్పీ హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 112 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
Editor : SAGINALA RAVI KUMAR



## బొప్పూడి ఆలయ పనులు వేగవంతం చేయాలి.. సఖి కేంద్ర ఉద్యోగులకు నియామక ఉత్తర్వులు



నరసరావుపేట, ఆగస్టు 5 వార్త సాక్ష్యం

చిలకలూరిపేట మండలం బొప్పూడి ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో ఆలయ అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం మంజూరు చేసిన రూ.10 కోట్లతో గరుడ విగ్రహం ఏర్పాటు, పుష్కరిణి అభివృద్ధి, కొండపైకి రహదారి నిర్మాణం తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కొండపైకి రోడ్డు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని ఆర్అండ్‌బీ అధికారులకు, బొప్పూడి నుంచి కొండ వరకు విస్తృతంగా మొక్కలు నాటాలని అటవీశాఖ అధికారులకు ఆదేశించారు. అనంతరం మాచర్లలో కొత్తగా ఏర్పాటు చేసిన సఖి వన్‌స్టాప్ సెంటర్‌తో పాటు నరసరావుపేట వన్‌స్టాప్ సెంటర్, పిడుగురాళ్ల బాలసదనం, ప్రత్యేక దత్తత సంస్థలోని వివిధ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు కలెక్టర్ నియామక ఉత్తర్వులు అందజేశారు. జూలై 22న నిర్వహించిన ఇంటర్వ్యూల ద్వారా ఎంపికైన సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్, కేస్ వర్కర్, సైకో సోషల్ కౌన్సిలర్, సెక్యూరిటీ నైట్ గార్డ్, మల్టీ పర్పస్ వర్కర్, హెల్పర్, సోషల్ వర్కర్ పోస్టుల అభ్యర్థులు బుధవారం తమ విధుల్లో చేరినట్లు అధికారులు తెలిపారు.

## స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి



గుంటూరు, ఆగస్టు 5 వార్త సాక్ష్యం

రాజధాని పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జి.ఎ.డి ముఖ్య కార్యదర్శి జె. శ్యామల రావు బుధవారం పరిశీలించారు. సీఆర్‌డీఏ కమిషనర్ విజయరామరాజు, జిల్లా కలెక్టర్ ఏ.యం. సాయికాంత్ వర్మ, పోలీసు సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ తదితర అధికారులతో కలిసి ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, న్యాయమూర్తులు, ఉన్నతాధికారుల రాకపోకల ఏర్పాట్లు, వేదికలు, ఆహ్వాన పత్రాల ముద్రణ, పంపిణీ తదితర అంశాలపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వేలాది మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణ పకడ్బందీగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ శాఖలు రూపొందిస్తున్న అభివృద్ధి శకటాల తయారీని త్వరగా పూర్తి చేసి, ఆగస్టు 13న జరిగే తుది రిహార్సల్స్‌లో పూర్తి స్థాయిలో ప్రదర్శించాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు.

## మండల అధికారులకు చేనేత నూతన కార్యవర్గంచే సన్మానం

కామారెడ్డి , ఆగస్టు 5 వార్త సాక్ష్యం,



కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం చేనేత సహకార వస్త్రోత్పత్తి విక్రయ సంఘం లో నూతనంగా ఎన్నికైన నూతన పాలకవర్గం వారు బుధవారం మండల అధికారులను కలిసి చేనేత అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎంపీడీవో నరేష్ కుమార్ ని ఎమ్మార్వో గంగాసాగర్ ను మర్యాదపూర్వకంగా కలిసి చిరు సత్కారం చేయడమైనది వీరి వద్ద చేనేత కార్మికుల గురించి వివరించడం జరిగినది. ఈ సంఘానికి ఏడు గ్రామాలు అవి బిబిపేట్ మల్లాపూర్ జనగామ మాందాపూర్ పెద్ద మల్లారెడ్డి కాచాపూర్ కంచర్ల గ్రామాల నుండి సభ్యులు ఉంటారని శ్రీనివాస్ వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అల్వాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు తుమ్మ రవీందర్ సెక్రటరీ తుమ్మ మచ్చేందర్ కోశాధికారి శివరాత్రి రామచంద్రం డైరెక్టర్లు ఒల్లెల దేవేందర్ గడీల మారుతి శర్మని సంతోష్ కన్నా లక్ష్మి మరియు మెరుగుశారద పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలకు అవకాశాలు వినియోగించుకోవాలి

గుంటూరు, ఆగస్టు 5 వార్త సాక్ష్యం

స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాల సాధనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థంగా వినియోగించుకోవాలని పహోలే ఇండియా ఫౌండేషన్ జోనల్ కోఆర్డినేటర్ అనిల్ సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉద్యానవనం, మత్స్య, పశుసంవర్ధక, వ్యవసాయ రంగాల్లో తలసరి ఆదాయం పెంచేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఎంఎస్ఎంఈల ద్వారా సుమారు 40 వేల మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉందని, ఉత్పత్తులకు విలువ ఆధారిత విధానాలను ప్రోత్సహించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులకు పిలుపునిచ్చారు. ముఖ్య ప్రణాళిక అధికారి పి. శేషశ్రీ మాట్లాడుతూ ఆగస్టు 7 నుంచి 14 వరకు మండల, నియోజకవర్గ స్థాయిల్లో స్వర్ణాంధ్ర-2047పై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 13, 14 తేదీల్లో ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు



వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సాగునీటి పనులపై ఎమ్మెల్యే సమీక్ష



మాచర్ల ఆగస్టు 5 వార్త సాక్ష్యం

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో సాగునీరు, తాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం వెల్దుర్తి తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.సమావేశంలో నీటిపారుదల శాఖ చేపడుతున్న వరికపూడిసెల లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే, రైతులకు సకాలంలో సాగునీరు అందేలా పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జల్ జీవన్ మిషన్ కింద గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే అమృత్ పథకం ద్వారా పట్టణాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.సాగునీరు, తాగునీటి ప్రాజెక్టులను నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, రైతులకు సాగునీరు, ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

## ఆగస్టు 6ను తెలంగాణ అస్తిత్వ దినంగా ప్రకటించాలి

మంగపేట, ఆగస్టు 5 వార్త సాక్ష్యం :



తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్తగా, ఉద్యమానికి మేధోబలాన్ని అందించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ 90వ జయంతి సందర్భంగా ఆగస్టు 6ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ అస్తిత్వ దినం గా ప్రకటించి ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించాలని తెలంగాణ ఉద్యమకారుల మంగపేట మండల కన్వీనర్ గాదె శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన మహనీయుడని, ఆయన రచనలు, ఉపన్యాసాలు, త్యాగం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేసేందుకు ఆగస్టు 6ను అధికారిక రాష్ట్రోత్సవంగా నిర్వహించడంతో పాటు పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అలాగే హైదరాబాద్‌లో జయశంకర్ సార్ పేరుతో పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి జిల్లా కేంద్రంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని, ఆయన రచనలను ఉన్నత విద్య పాఠ్యాంశాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. జయశంకర్ సార్ కలలు కన్న స్వయం సమృద్ధి తెలంగాణ, నీళ్లు--నిధులు--నియామకాల సాధనే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని గాదె శ్రీనివాస్ పేర్కొన్నారు.

# చేనేత దినోత్సవానికి సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి చేయాలి

బాపట్ల, ఆగస్టు 5 వార్త సాక్ష్యం

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ నెల 7న వేటపాలెం మండలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమ ఏర్పాట్లను బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జాతీయ చేనేత దినోత్సవం రాష్ట్రస్థాయి వేడుకలను బాపట్ల జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 7న వేటపాలెం మండలం కొత్తపేట గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే కార్యక్రమం నేపథ్యంలో బుధవారం కలెక్టర్ సభా ప్రాంగణం, హెలిప్యాడ్, ప్రజావేదిక, ప్రదర్శన స్టాల్స్, వాహనాల పార్కింగ్ స్థలాలు, పార్టీ క్యాడర్ సమావేశ వేదికలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జాండ్రపేట గ్రామంలో చేనేత కుటుంబాలను సందర్శించి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. కార్యక్రమం సందర్భంగా చేనేత కార్మికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత తదితర ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి శుక్రవారం ఉదయం 10.50 గంటలకు కొత్తపేట హెలిప్యాడ్‌కు చేరుకుని, ప్రజాప్రతినిధులు, అధికారుల స్వాగతం అనంతరం ఉదయం 11.05 గంటలకు



ప్రజావేదిక వద్ద నిర్వహించే జాతీయ చేనేత దినోత్సవ రాష్ట్రస్థాయి కార్యక్రమంలో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం 12.35 గంటల వరకు జరిగే సభ అనంతరం, మధ్యాహ్నం 1.35 గంటలకు జాండ్రపేట గ్రామంలోని మాస్టర్ వీవర్స్ వర్క్‌షాప్‌ను సందర్శించి, చేనేత కార్మికులతో ముఖాముఖి సమావేశంలో పాల్గొంటారని వివరించారు. రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి లోపాలకు తావు లేకుండా ప్రతి ఏర్పాటును ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలు, చేనేత కార్మికులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కలెక్టర్ వెంట చీఫ్ సెక్యూరిటీ అధికారి కృష్ణారావు, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. మాలకొండయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కారంపూడి ఎస్సై వాసు సస్పెండ్

పల్నాడు, ఆగస్టు 5 వార్త సాక్ష్యం

మిర్చి వ్యాపారి కుటుంబం ఆత్మహత్యాయత్నం ఘటనపై విచారణ అనంతరం కారంపూడి ఎస్సై వాసును ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పల్నాడు జిల్లా కారంపూడి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై వాసుపై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. ఇటీవల చోటుచేసుకున్న మిర్చి వ్యాపారి కుటుంబానికి సంబంధించిన ఘటనలో ఆయన వ్యవహారశైలిపై వచ్చిన ఆరోపణలు, అనంతరం జరిగిన విచారణలో వెలుగుచూసిన అంశాల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.గాదెవారిపల్లె గ్రామానికి చెందిన మిర్చి వ్యాపారి చల్ల అయ్యప్ప రైతుల వద్ద నుంచి మిర్చిని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. రైతులకు చెల్లించాల్సిన బకాయిల విషయమై అయ్యప్పను కారంపూడి పోలీస్ స్టేషన్‌కు పిలిపించిన ఎస్సై వాసు, వెంటనే డబ్బులు చెల్లించాలని మందలించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటన తర్వాత అయ్యప్ప కుటుంబం తీవ్ర మనోవేదనకు గురైనట్లు స్థానికులు చెబుతున్నారు.ఈ పరిణామాల మధ్య అయ్యప్ప భార్య లక్ష్మి తీవ్ర మనస్తాపంతో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించి చికిత్స అందించడంతో ప్రాణాపాయం తప్పినట్లు తెలిసింది. ఈ ఘటన జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణకు ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు, సంబంధిత అధికారుల నుంచి వివరాలు సేకరించిన అనంతరం ఎస్సై వాసు విధి నిర్వహణలో లోపాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. దీంతో ఆయనను సస్పెండ్ చేస్తూ శాఖాపరమైన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటనపై శాఖాపరమైన విచారణ కొనసాగు తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. విచారణలో తుది నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.



మరోవైపు ఈ ఘటనపై స్థానిక ప్రజలు, రైతు సంఘాల ప్రతినిధులు స్పందిస్తూ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు వ్యవస్థలో బాధ్యతాయుతమైన వ్యవహారం ఉండాలని కోరుతున్నారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
గురువారం 6 ఆగష్టు 2026

# బిజినెస్

## 2028 నాటికి పాలిమర్ నోట్లు తీసుకురావడమే లక్ష్యం: ఆర్‌బీఐ



భారత్‌లో పాలిమర్ కరెన్సీ నోట్లను 2028 ఆర్థిక సంవత్సరం నాటికి చలామణిలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. ప్రస్తుతం పాలిమర్ నోట్లపై క్షేత్రస్థాయి పరీక్షలు కొనసాగుతున్నాయని చెప్పారు. ద్రవ్య విధాన సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడిన మల్హోత్రా.. మార్కెట్‌లోకి తీసుకొచ్చే ముందు పాలిమర్ నోట్ల పనితీరును పూర్తిగా పరిశీలిస్తామని వెల్లడించారు. ఫలితాలను విశ్లేషించిన తర్వాతే విస్తృత స్థాయిలో చలామణిపై తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటీవల రూ.10, రూ.20 విలువైన పాలిమర్ నోట్ల క్షేత్రస్థాయి పరీక్షలకు ఆర్‌బీఐ ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఒక్కో విలువలో 100 కోట్ల నోట్లు విడుదల చేసి వాటి మన్నిక, భారత వాతావరణ పరిస్థితులకు అనుకూలతను పరిశీలించనున్నారు. సాధారణ కాగితపు నోట్లతో పోలిస్తే పాలిమర్ నోట్లు ఎక్కువకాలం మన్నుతాయని ఆర్‌బీఐ పేర్కొంది. వీటిలో పారదర్శక విండోలు, అధునాతన భద్రతా ఫీచర్లు ఉండటంతో నకిలీ నోట్లను అరికట్టడంలో కూడా ఉపయోగపడతాయని తెలిపింది. అయితే ప్రస్తుతం కాగితపు నోట్లను పూర్తిగా తొలగించే ప్రతిపాదన లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. పాలిమర్ నోట్లు ప్రవేశపెడితే అవి ప్రస్తుతం ఉన్న కాగితపు నోట్లతో పాటు చలామణిలో కొనసాగనున్నాయి.

## ఎయిర్‌టెల్ రూ.299 రీఛార్జ్ ప్లాన్‌కు గుడ్‌బై.. ఇక రూ.349 నుంచే అన్‌లిమిటెడ్ ప్లాన్లు




ఎయిర్‌టెల్ తన అత్యంత చవక అన్‌లిమిటెడ్ ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్ అయిన రూ.299 ప్యాక్‌ను నిలిపివేసింది. ఈ ప్లాన్‌ను కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌తో పాటు ఎయిర్‌టెల్ థ్యాంక్స్ యాప్ నుంచి కూడా తొలగించింది. దీంతో ఇకపై రూ.349 ప్లాన్ ఎయిర్‌టెల్‌లో అత్యంత తక్కువ ధరలో లభించే అన్‌లిమిటెడ్ ప్రీపెయిడ్ ప్లాన్‌గా మారింది.గతంలో రూ.299 ప్లాన్‌లో 28 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 1GB డేటా, అన్‌లిమిటెడ్ లోకల్, ఎస్‌టీడీ కాల్స్, రోజుకు 100 ఎస్సెమ్మెస్‌లు, ఉచిత కాలర్ ట్యూన్స్, పర్‌ప్లెక్సిటీ ప్రో ఏఐ సబ్‌స్క్రిప్షన్ వంటి ప్రయోజనాలు ఉండేవి.ఇప్పుడు అందుబాటులో ఉన్న రూ.349 ప్లాన్‌లో 28 రోజుల వ్యాలిడిటీతో పాటు రోజుకు 2+దీ హైస్పీడ్ డేటా, అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. అదనంగా 6 నెలల యాపిల్ మ్యూజిక్ సబ్‌స్క్రిప్షన్, ఉచిత ఎయిర్‌టెల్ హలో ట్యూన్స్, 12 నెలల అడోబ్ ఎక్స్‌ప్రెస్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ కూడా అందిస్తోంది.అలాగే రూ.399 ప్లాన్‌లో రోజుకు 2.5+దీ డేటాతో పాటు 28 రోజుల జియోహాట్‌స్టార్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్ కూడా లభిస్తోంది.ఎయిర్‌టెల్ రూ.579, రూ.619 ప్రీపెయిడ్ ప్లాన్‌లను కూడా ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ సర్కిళ్లలో నిలిపివేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ రెండు ప్లాన్‌లు ప్రస్తుతం ఎయిర్‌టెల్ అధికారిక వెబ్‌సైట్‌లో ఇంకా కనిపిస్తున్నాయి. కాబట్టి వాటి నిలిపివేతపై కంపెనీ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు- ఆర్‌బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు




యూపీఐ లావాదేవీలపై 'మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించే అంశంపై ఇప్పుడే నిర్ణయానికి రావడం తొందరపాటవుతుందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను బలోపేతం చేయాలంటే దాని నిర్వహణ వ్యయాన్ని ఎవరో ఒకరు భరించాల్సిందేనని, అయితే ఆ భారం నేరుగా సాధారణ వినియోగదారులపైనే పడుతుందని ఇప్పుడే చెప్పలేమని తెలిపారు. ద్రవ్య విధాన సమీక్ష అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐపై ఎండీఆర్ అంశం ఇంకా ప్రారంభ దశలోనే ఉందన్నారు. ప్రభుత్వం చట్ట సవరణ ప్రక్రియలో ఉందని, తుది నిర్ణయం వచ్చే వరకు వేచి చూడాల్సిందేనని చెప్పారు. "వ్యవస్థ నిర్వహణకు ఖర్చు తప్పదు. ఆ ఖర్చును ఎవరో ఒకరు చెల్లించాల్సి ఉంటుంది. కానీ అది సాధారణ వినియోగదారుడే చెల్లిస్తాడని చెప్పలేం. పరోక్షంగా ఆర్థిక వ్యవస్థలోనే ఆ వ్యయం భరించే అవకాశం కూడా ఉంటుంది" అని మల్హోత్రా వివరించారు. ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్' చట్ట సవరణ బిల్లు ద్వారా యూపీఐ, రూపే వంటి డిజిటల్ చెల్లింపులపై భవిష్యత్తులో ఎండీఆర్ విధించే అవకాశానికి చట్టపరమైన వెసులుబాటు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం నోటిఫై చేసిన డిజిటల్ చెల్లింపు విధానాలపై బ్యాంకులు లేదా చెల్లింపు సేవల సంస్థలు ఎండీఆర్ వసూలు చేయలేవు. ప్రతిపాదిత సవరణ అమల్లోకి వస్తే ఏ చెల్లింపు విధానాలకు ఛార్జీలు ఉండాలి, వేటికి మినహాయింపు ఇవ్వాలి అనే విషయాన్ని ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా నిర్ణయించే అవకాశం ఉంటుంది. అయితే రోజువారీ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఇప్పటికే స్పష్టం చేశాయి. రూ.2,000కు పైబడిన వ్యాపార చెల్లింపులపై మాత్రమే ఎండీఆర్ విధించే అవకాశాన్ని పరిశీలిస్తున్నారని, పాలు, కూరగాయలు, కిరాణా వంటి చిన్న మొత్తాల యూపీఐ చెల్లింపులు యథాతథంగా ఉచితంగానే కొనసాగే అవకాశముందని తెలిపాయి. ప్రస్తుతం క్రెడిట్, డెబిట్ కార్డు లావాదేవీలపై ఎండీఆర్ అమల్లో ఉన్నప్పటికీ, చాలా సందర్భాల్లో ఆ వ్యయాన్ని వ్యాపారులే భరిస్తున్నారు. యూపీఐ విషయంలో కూడా తుది విధానం ఎలా ఉండాలనే దానిపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఆర్‌బీఐ కూడా ప్రస్తుతం ఎలాంటి అధికారిక ప్రతిపాదనను ప్రకటించలేదని గవర్నర్ స్పష్టం చేశారు.

## కామన్వెల్త్ గేమ్స్‌లో కలకలం.. గ్లాస్గోలో పాకిస్థాన్ స్టార్ బాక్సర్ కుద్రతుల్లా అదృశ్యం!

స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరంలో ఇటీవలే ముగిసిన కామన్వెల్త్ గేమ్స్-2026 వేదికగా ఒక షాకింగ్ పరిణామం చోటుచేసుకుంది. పాకిస్థాన్‌కు చెందిన స్టార్ బాక్సర్ కుద్రతుల్లా గేమ్స్ విలేజ్ నుంచి అకస్మాత్తుగా అదృశ్యమయ్యాడు. టోర్నీ ముగిసి పాకిస్థాన్ జట్టులోని ఇతర అథ్లెట్లు, అధికారులు స్వదేశానికి తిరుగు ప్రయాణమయ్యే క్రమంలో ఈ విషయం వెలుగులోకి రావడం పాకిస్థాన్ బాక్సింగ్ ఫెడరేషన్ (పీబీఎఫ్)కు తీవ్ర అవమానకరమైన పరిస్థితిగా మారింది.

**అసలేం జరిగింది?**

కుద్రతుల్లా 57 కేజీల ఫెదర్‌వెయిట్ విభాగంలో పాకిస్థాన్ తరఫున కామన్వెల్త్ గేమ్స్‌లో ప్రాతినిధ్యం వహించాడు. అయితే క్వార్టర్ ఫైనల్స్‌లో ఓటమి పాలైన తర్వాత, ఆగస్టు 2న గేమ్స్ ముగిసి జట్టు తిరుగు ప్రయాణానికి సిద్ధమవుతున్న సమయంలో ఆయన ఎవరికీ చెప్పకుండా గ్లాస్గోలోని తన గది నుంచి కనిపించకుండా పోయాడు.

జట్టు మేనేజర్, అధికారులు ఆయన గదిని పరిశీలించగా.. తన పాస్‌పోర్ట్, ప్రయాణ పత్రాలు, ఇతర విలువైన సామగ్రితో పాటు ఆయన పరారైనట్లు నిర్ధారణ అయింది. కేవలం మాతృదేశానికి వెళ్లే ఎయిర్ టికెట్లను మాత్రమే గదిలోని టేబుల్‌పై వదిలేసి వెళ్లాడని పాక్ క్రీడా వర్గాలు వెల్లడించారు.

**పాకిస్థాన్ బాక్సింగ్ బోర్డు ఆందోళన.. పోలీసులకు ఫిర్యాదు!**




ఈ ఘటనపై పాకిస్థాన్ బాక్సింగ్ ఫెడరేషన్ (పీబీఎఫ్) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. నిబంధనల ప్రకారం అథ్లెట్ల పాస్‌పోర్ట్‌లు అధికారుల వద్దే ఉండాలి. కానీ ప్రయాణ విమాన టికెట్ల నమోదు ప్రక్రియ కోసం పాస్‌పోర్ట్ అందుకున్న కుద్రతుల్లా, ఆ అవకాశాన్ని ఉపయోగించుకుని గ్లాస్గో నుంచి కనిపించకుండా పోయాడని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ ఉదంతంపై గ్లాస్గో స్థానిక పోలీసులకు, కామన్వెల్త్ గేమ్స్ నిర్వాహకులకు పీబీఎఫ్, పాక్ కాన్సులేట్ అధికారులు అధికారికంగా ఫిర్యాదు చేశారు. అలాగే, ఆయనపై తీవ్ర క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు పాకిస్థాన్‌లో ఒక ప్రత్యేక విచారణ కమిటీని కూడా ఏర్పాటు చేశారు.

**పాక్ అథ్లెట్లకు ఇది కొత్త కాదు!**

అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శన కోసం వెళ్లి పాకిస్థాన్ క్రీడాకారులు ఇలా మాయమవ్వడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా బ్రిటన్, జర్మనీ, ఇతర ఐరోపా దేశాల్లో జరిగిన క్రీడా పోటీలకు వెళ్లిన పలువురు పాక్ బాక్సర్లు, ఈతగాళ్ళు మాతృదేశానికి తిరిగి రాకుండా యూరప్‌లోనే అక్రమంగా ఉండిపోవడం లేదా శరణార్థి హోదా కోసం దరఖాస్తు చేసుకోవడం వంటి ఘటనలు వెలుగుచూశాయి. పాకిస్థాన్‌లో నెలకొన్న తీవ్ర ఆర్థిక సంక్షోభం, క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం లభించకపోవడం, భవిష్యత్తుపై అభద్రతాభావం వల్లే అథ్లెట్లు ఇలాంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం గ్లాస్గో పోలీసులు బ్రిటన్ అంతటా కుద్రతుల్లా కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## అజిత్ అగార్కర్ మార్పు తప్పదా? అతడి స్థానంలో మరో మాజీ స్టార్ ప్లేయర్!





భారత క్రికెట్‌లో మరో కీలక మార్పుకు రంగం సిద్ధమవుతున్నట్టు సంకేతాలు కనిపిస్తున్నాయి. జట్టు ఎంపిక బాధ్యతలు చేపట్టిన అజిత్ అగార్కర్ భవితవ్యంపై సందిగ్ధత నెలకొంది. ఆయన స్థానంలో భారత మాజీ స్టార్ వీవీఎస్ లక్ష్మణ్‌ను తీసుకురావాలని బీసీసీఐ పెద్దలు ఆలోచిస్తున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. రోహిత్ శర్మ భవిష్యత్తు చుట్టూ జరిగిన పరిణామాలు కూడా ఈ చర్చకు బలం చేకూర్చినట్టు తెలుస్తోంది.బీసీసీఐ ప్రధాన ఎంపిక కమిటీ ఛైర్మన్‌గా అజిత్ అగార్కర్ ఒప్పందం జూన్ 2026తో ముగిసింది. ఆ తర్వాత బోర్డు మూడు నెలల పొడిగింపు ఇచ్చింది. 2027 వన్డే ప్రపంచకప్ వరకు ఆయన కొనసాగుతారనే ప్రచారం జరుగుతూ వచ్చింది. కానీ, ఇప్పుడు అనూహ్యంగా కొత్త ముఖాన్ని తీసుకురావాలనే ఆలోచన సాగుతున్నట్టు సమాచా రం. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అధిపతి వీవీఎస్ లక్ష్మణ్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఇంగ్లండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్ రోహిత్ శర్మకు చివరిదని ముందుగా ప్రచారం జరిగింది. ఆ తర్వాతి సిరీస్‌లకు అతణ్ని పక్కన పెట్టే అంశంపై అగార్కర్ నేతృత్వంలోని ఎంపిక కమిటీ, గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని జట్టు యాజమాన్యంతో చర్చించినట్టు కథనాలు వెలువడ్డాయి.అయితే లార్డ్స్‌లో జరిగిన మూడో వన్డేకు ముందు అదే రోహిత్ చివరి మ్యాచ్ అవుతుందనే వార్త బయటకు వచ్చింది. ఆ మ్యాచ్‌లో రోహిత్ సెంచరీతో మెరవడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఎంపిక కమిటీపై ఒత్తిడి పెరిగినట్టు చెబుతున్నారు. లార్డ్స్ వన్డే తర్వాత బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టమైన ప్రకటన చేశారు. రోహిత్ ఇంకా జట్టు ప్రణాళికల్లో భాగమేనని చెప్పారు. అతడు ఇంకా కొంత కాలం భారత జట్టుకు ఆడతాడని వెల్లడించారు. ఈ ప్రకటనకు ముందు అగార్కర్‌తో సంప్రదింపులు జరగలేదని కూడా వార్తలు వచ్చాయి.

# స్పోర్ట్స్

## ఇంగ్లాండ్ పౌరసత్వం పొందిన పాక్ క్రికెటర్ ఆమిర్ ఐపీఎల్ 2027లో ఆడటంపై కీలక వ్యాఖ్యలు!




పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ ఆమిర్ అధికారికంగా ఇంగ్లాండ్ పౌరసత్వం (యుకే పౌరసత్వం) పొందడంతో ఆయన ఐపీఎల్ (IPL)లో ఆడటంపై మరోసారి తీవ్ర చర్చ మొదలైంది. బ్రిటిష్ పాస్‌పోర్ట్ రావడంతో ఆమిర్ ఇప్పుడు ఇంగ్లాండ్ దేశవాళీ క్రికెట్‌తో పాటు 'ది హండ్రెడ్' టోర్నీలో ట్రెంట్ రాకెట్స్ తరఫున లోకల్ ప్లేయర్‌గా బరిలోకి దిగుతున్నాడు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా పాక్ ఆటగాళ్లపై ఐపీఎల్‌లో నిషేధం ఉన్నప్పటికీ... గతంలో పాకిస్థాన్ ఆల్‌రౌండర్ అజర్ మహమూద్ బ్రిటిష్ పౌరసత్వం పొంది కింగ్స్ ఎలెవెన్ పంజాబ్, కేకేఆర్ తరఫున ఐపీఎల్‌లో ఆడిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే నిబంధనల ప్రకారం మహమ్మద్ ఆమిర్‌కు కూడా ఇంగ్లాండ్ ప్లేయర్‌గా ఐపీఎల్ వేలంలో పాల్గొనే అర్హత లభించింది. ఈ సందర్భంగా ఆమిర్ స్పందిస్తూ... "2027 పాకిస్థాన్ సూపర్ లీగ్ లో నేను విదేశీ ప్లేయర్ గా ఆడతాను. ఇక ఐపీఎల్ విషయానికి వస్తే... నేను అందులో పాల్గొంటానో లేదో ఇప్పటికైతే నాకూ తెలియదు, ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు" అని స్పష్టం చేశాడు. ప్రస్తుతానికి ఐపీఎల్ పాల్గొనడంపై ఎలాంటి ప్రణాళికలు ఖరారు చేయలేదని, ముందుగా ప్రస్తుతం ఆడుతున్న లీగ్‌లపైనే శ్రద్ధ పెట్టినట్లు తెలిపాడు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR




## ఉదయనిధి స్టాలిన్ సినిమాకు త్రిష నో చెప్పారా?

కొన్నాళ్ల క్రితం హిందూ మతంపై చేసిన వ్యాఖ్యలతో కొన్నాళ్లు వార్తల్లో నిలిచిన డీఎంకే శాసనసభాపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ తాజా వివాదంతో మళ్లీ వార్తల్లో కెక్కారు. సినీ నటి త్రిషపై ఇటీవల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన అరెస్టవడం, బెయిల్‌పై విడుదలవడం మనకు తెలిసిందే. ఈ వివాదం నేపథ్యంలో, గతంలో వీరిద్దరి కాంబినేషన్ గురించి వెలువడిన వార్తలు మళ్లీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఉదయనిధి సినిమాలో నటించేందుకు త్రిష నిరాకరించారని, రూ. 12 కోట్ల పారితోషికం ఆఫర్‌ను రిజెక్ట్ చేశారనే ప్రచారం మళ్లీ తెరపైకి వచ్చింది. 2018లో దర్శకుడు కె.ఎస్. అధియమాన్ దర్శకత్వంలో 'ఏంజెల్' అనే టైటిల్‌తో ఒక సినిమా రాబోతుందని, అందులో త్రిష కథానాయికగా నటిస్తోందని వార్తలు రాగా, ఆ వార్తల్లో నిజం లేదని అప్పట్లోనే చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇక ఇటీవల ఉదయనిధికి చెందిన రెడ్ జెయింట్ మూవీస్ నిర్మాణంలో నటించేందుకు త్రిషకు రూ. 12 కోట్లు ఆఫర్ చేశారనే వార్త నెట్టింట చక్కర్లు కొట్టినప్పటికీ, దీనిపై త్రిష లేదా రెడ్ జెయింట్ సంస్థ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మీడియా సైతం దీనిని కేవలం ఒక పుకారుగా లేదా నిర్ధారణ లేని అంశంగానే పేర్కొంది.



## 'కరికాల'గా సందీప్ కిషన్.. రెండు భాగాలుగా భారీ ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం!

యంగ్ హీరో సందీప్ కిషన్ తన కెరీర్‌లో ఓ భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. ఆయన కథానాయకుడిగా 'కరికాల' అనే టైటిల్‌తో ఓ ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం తెరకెక్కుతోంది. బుధవారం ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నట్లు ప్రకటించి, ప్రేక్షకుల్లో ఆసక్తిని రెట్టింపు చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సందీప్ కిషన్ రాజసం ఉట్టిపడే అవతారంలో కనిపించారు. ఓ అడవిలో గుర్రంపై కూర్చుని, చేతిలో పదునైన కత్తి పట్టుకుని శక్తివంతమైన యోధుడిగా దర్శనమిచ్చారు. పక్కనే సింహంతో అతడి గంభీరమైన లుక్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. 'శంబాల' ఫేమ్ యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహీధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది ఒక ఫాంటసీ చిత్రమని, భారీ విజువల్ ఎఫెక్ట్స్, విస్తృతమైన వరల్డ్ బిల్డింగ్‌తో దీన్ని రూపొంది స్తున్నట్లు చిత్రబృందం తెలిపింది. 'కరికాల' చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నారు. చాప్టర్-1ను 2027 జూలై 2న, చాప్టర్-2ను అదే ఏడాది అక్టోబర్ 28న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. తారాగణం, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని నిర్మాతలు తెలిపారు. ఇదిలా ఉండగా, సందీప్ కిషన్ ప్రస్తుతం 'సిగ్మా' అనే మరో చిత్రం విడుదల కోసం ఎదురుచూస్తున్నారు. తమిళ స్టార్ హీరో విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా జూలై 31న విడుదల




కావాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. ఇప్పుడు 'కరికాల' ప్రకటనతో సందీప్ తన కెరీర్‌లోనే ఓ భారీ ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు.

# వేధించే వారి అకౌంట్లు ట్యాగ్ చేయండి

# నెటిజన్లకు మృణాల్ ఠాకూర్ పిలుపు

డీప్‌ఫేక్ కంటెంట్‌ను దుర్వినియోగం చేయడంపై ఇటీవలే తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన ప్రముఖ నటి మృణాల్ ఠాకూర్, ఇప్పుడు ఆన్‌లైన్ వేధింపులపై మరో ముందడుగు వేశారు. సోషల్ మీడియాలో వేధింపులకు పాల్పడే వారిని గుర్తించి, వారి వివరాలను బహిర్గతం చేయాలని నెటిజన్లకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆమె తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో ఓ పోస్ట్ చేశారు.ఆన్‌లైన్‌లో ఇతరులను వేధించే, కృత్రిమ మేధ (ఏఐ) సాయం తో సృష్టించిన లేదా అంగీకారం లేకుండా తీసిన వ్యక్తిగత చిత్రాలను పంచుకునే అకౌంట్ల వివరాలను ట్యాగ్ చేయాలని మృణాల్ కోరారు. "ఇంట ర్నెట్‌లోని ఈ మేధావుల కోసం ఓ 'హాల్ ఆఫ్ ఫేమ్' నిర్మిద్దాం. వేధించే ఖాతాలను గుర్తిస్తే, వాటిని ట్యాగ్ చేయండి. ఇలాంటివి డాక్యుమెంట్ చేయడం చాలా అవసరం" అని తన పోస్టులో పేర్కొన్నారు.కొన్ని రోజుల క్రితమే డీప్‌ఫేక్‌పై మృణాల్ తీవ్రంగా స్పందించిన సంగతి తెలిసిందే. "నా ఫొటోలను ఉపయోగించి డీప్‌ఫేక్ కంటెంట్ సృష్టించడం లేదా పంచు కోవడం చట్టవిరుద్ధం, ఆమోదయోగ్యం కాదు. దీన్ని అధికారిక హెచ్చరికగా భావిం చండి. నా గుర్తింపును ఇంకెవరైనా దుర్వినియోగం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాను" అని ఆమె స్పష్టం చేశారు.ఇక మృణాల్ కెరీర్ విషయా నికొస్తే, ఆమె చివరిగా డేవిడ్ ధావన్ దర్శకత్వ ంలో వచ్చిన 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' చిత్రంలో వరుణ్ ధావన్, పూజా హెగ్డేలతో కలిసి నటించారు. ప్రస్తుతం ఆమె సౌత్ ఇండియాలో ఓ భారీ ప్రాజెక్టులో భాగమయ్యారు. అట్లీ దర్శకత్వంలో స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, దీపికా పదుకొణె ప్రధాన పాత్రలలో నటిస్తున్న 'రాకా'



చిత్రంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. అల్లు అర్జున్, దీపికా కలిసి నటిస్తున్న తొలి చిత్రం ఇదే కావడం విశేషం. ఇటీవల విడుదలైన 'రాకా' ఫస్ట్‌లుక్‌లో అల్లు అర్జున్ గుండుతో, తోడేలు పంజా ముఖానికి అడ్డుగా ఉన్న ఇంటెన్స్ లుక్‌లో కనిపించి సినిమాపై అంచనాలను పెంచారు.

## రాజకీయాలపై శోభిత ధూళిపాళ సంచలన వ్యాఖ్యలు

ప్రముఖ నటి, అక్కినేని నాగచైతన్య భార్య శోభితా ధూళిపాళ తన రాజకీయ భావజాలంపై చేసిన కొన్ని వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియా వ్యాప్తంగా విపరీతమైన చర్చకు దారితీస్తున్నాయి. "నాకు వామపక్ష భావజాలం చాలా ఎక్కువ. భవిష్యత్తులో ఏదో ఒక రోజు కమ్యూనిజమే కచ్చితంగా విజయం సాధిస్తుంది" అని ఆమె చెప్పిన మాటలు పెను దుమారమే రేపాయి.గ్లామర్ ఇండస్ట్రీలో ఉంటూ, తమ కెరీర్ దెబ్బతింటుందనే భయంతో ఏ హీరోయిన్ కూడా పొలిటికల్ ఐడియాలజీని బయటకు చెప్పేందుకు ఇష్టపడరు. అలాంటిది శోభితా ధూళిపాళ ఎలాంటి దాపరికం లేకుండా, అత్యంత ధైర్యంగా తన మనసులోని అభిప్రాయాలను బయటపెట్టడంపై కొందరు ప్రశంసలు కురిపిస్తున్నారు. వ్యక్తిగత భావ ప్రకటన స్వేచ్ఛకు గౌరవం ఇస్తూ ఆమె నిజాయతీని కొనియాడుతున్నారు.అయితే, మరికొందరు నెటిజన్లు మాత్రం ఆమె వ్యాఖ్యలపై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. చిత్ర పరిశ్రమలో నటిగా ఉంటూ, అత్యంత విలాసవంతమైన లైఫ్‌స్టైల్‌ను గడుపుతున్న శోభిత... కమ్యూనిజం గురించి మాట్లాడటం సరికాదని కామెంట్స్ చేస్తున్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో ఆమె చెప్తున్న సిద్ధాంతాలు ఆచరణాత్మకంగా ఎంతవరకు సాధ్యమని ప్రశ్నిస్తున్నారు.ఇక సినిమాల విషయానికి వస్తే, నాగచైతన్యతో వివాహం తర్వాత కొంత విరామం తీసుకున్న శోభిత..జ 'చీకటిలో', 'క్రాస్ రోడ్స్' వంటి ప్రాజెక్టులతో అలరించారు. ప్రస్తుతం ఇవి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం 'సిల్ బట్టా', 'వెట్టువం' వంటి వినూత్న చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు.



PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.